RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక




హైదరాబాద్ | సోమవారం 12-10-2026 | సంచిక: 13 | సంఖ్య: 354 పేజీలు: 8 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి

# 2027లో గోవాలో కాంగ్రెస్‌దే అధికారం..

## రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం

**బీజేపీ పాలనపై రేవంత్ రెడ్డి విమర్శలు**

**డ్రగ్స్ నియంత్రణలో కేంద్రం విఫలమైందని ఆరోపణ**

**ఓటర్ల తొలగింపుపై అనుమానాలు**

**భూములు, యువత భవిష్యత్తు పరిరక్షణకు పిలుపు**



గోవాలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతోందని ఆరోపించారు. యువతకు ఉపాధి కల్పన, మాదకద్రవ్యాల నియంత్రణ,

2లో



# కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. ఇదేం పాలన?

**సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ఆగ్రహం... సిద్దిపేటపై కాంగ్రెస్ పగబట్టిందా? రేవంత్‌పై హరీశ్ ఫైర్**

- అభివృద్ధి పనులు కొడంగల్‌కు తరలించారని ఆరోపణ
- సాగునీటి ప్రాజెక్టులు, విద్యుత్ సరఫరాపై ప్రస్తావన
- ప్రభుత్వ వైఫల్యంతోనే నీటి ఎద్దడి అని విమర్శ
- రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్

సిద్దిపేట, అక్టోబర్ 11 (నేటి ప్రస్థానం): తెలంగాణలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు.



## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

### సరస్ మేళాలో మంత్రి సీతక్క

మహిళా సంఘాలకు 106 షాపులు.. రూ.67 వేల కోట్ల వడ్డీలేని రుణాల పంపిణీ

22 మహిళా శక్తి భవనాల ఏర్పాటు

సరస్ మేళాలో మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 11 (నేటి ప్రస్థానం): మహిళా సంఘాల ఆర్థిక పురోగతికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా

2లో

# విజయవాడ ఉత్సవాలపై సీఎం ఫోకస్..

రాష్ట్రపతి రాకతో అధికార యంత్రాంగం అలర్ట్!

ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని సీఎం ఆదేశం

దసరా సామాన్యుల పండుగలా జరగాలి, వీఐపీలదిగా కాదని స్పష్టం

అక్టోబర్ 13 నుంచి జాతీయ స్థాయి సరస్ మేళాకు పకడ్బందీ ఏర్పాట్లు

విజయవాడ ఉత్సవ్-2.0కు సమన్వయ ప్రణాళిక

రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులతో సీఎం సమీక్ష

విజయవాడలో దసరా శరన్నవరాత్రులు, జాతీయ సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్-2.0 నిర్వహణకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం మంత్రులు, ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, వివిధ శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు.





## మైనారిటీల ఓట్ల తొలగింపునకు కుట్ర: కేటీఆర్ ఫైర్

### ‘సర్’ ప్రక్రియపై కేటీఆర్ విమర్శలు

కేంద్రం, ఎన్నికల సంఘం తీరుపై అభ్యంతరం

ఢిల్లీలో నిరసనలను అణచివేస్తున్నారని ఆరోపణ

తెలంగాణలోనూ అప్రమత్తంగా ఉండాలని సూచన

సిద్దిపేట, అక్టోబర్ 11 (నేటి ప్రస్థానం): మైనారిటీల ఓటు హక్కులను పరిరక్షించేందుకు అందరూ సంఘటితంగా వ్యవహరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. ఆదివారం సిద్దిపేటలో నిర్వహించిన మైనారిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ‘సర్’ ప్రక్రియను

2లో

# రూ.2,052 కోట్లతో ‘అడవితల్లి బాట 2.0’ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పవన్ స్పష్టం

గిరిజన గూడెంలో చింతచెట్టు కింద కూర్చుని ప్రజలతో మమేకమైన పవన్ కల్యాణ్

రాకోటలో ‘మాటా-మంతి’.. గిరిజనుల సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారాలు

పాఠశాలలు, ఆసుపత్రుల కోసం సుమారు రూ. 5 కోట్ల నిధులు మంజూరు

వైసీపీ మద్దతుదారులు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు కేటాయించామని వెల్లడి

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి



పోలవరం జిల్లా, అక్టోబర్ 11 (నేటి ప్రస్థానం): మారుమూల గిరిజన ప్రాంతాల్లో రవాణా, విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ‘అడవి తల్లి బాట 2.0’ కార్యక్రమం కింద రూ. 2,052 కోట్ల అంచనా వ్యయంతో 2,569 అభివృద్ధి

2లో

# ఎమ్మెల్సీ బరిలో ఎవరికి అవకాశం?

నాలుగైదు రోజుల్లో బీజేపీ అభ్యర్థుల ప్రకటన

ఆశావహుల పేర్లు అధిష్ఠానానికి చేరవేత

తన పోటీపై పార్టీ నిర్ణయమేనన్న రాంచందర్ రావు

గ్రాడ్యుయేట్ స్థానాలపై పార్టీల దృష్టి

**హైదరాబాద్, అక్టోబర్ 11 (నేటి ప్రస్థానం):** తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో బీజేపీ తన అభ్యర్థుల ఎంపికను తుది దశకు తీసుకెళ్తోంది. రానున్న నాలుగైదు రోజుల్లో అభ్యర్థులను ప్రకటించనున్నట్లు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆదివారం తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అనే విషయాన్ని పార్టీ నాయకత్వమే నిర్ణయిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులుగా పోటీ చేయాలనుకుంటున్న వారి వివరాలను ఇప్పటికే అధిష్ఠానానికి పంపించినట్లు వెల్లడించారు.



2లో



## వర్షాలు లేకపోతే నీటి కష్టాలే..

**యాసంగి పంటలు వేయొద్దు: మంత్రి పొంగులేటి**

ఎల్‌నినోతో వర్షాలపై ఆందోళన

నీటి లభ్యతను బట్టి సాగుపై నిర్ణయం తీసుకోవాలని మంత్రి సూచన

ప్రస్తుత పంటలకు నీరందించేందుకు ప్రభుత్వ చర్యలు

కరెంట్‌ను పొదుపుగా వినియోగించాలని సూచన

2లో

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# వర్షాలు లేకపోతే నీటి కష్టాలే..

ఖమ్మం, అక్టోబర్ 11 (నేటి ప్రస్థానం): వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవచ్చన్న అంచనాల నేపథ్యంలో రాబోయే యాసంగి సీజన్‌లో పంటల సాగుకు ముందుకు రావద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, దీంతో రాబోయే రోజుల్లో నీటి నిర్వహణ కీలకంగా మారుతుందని తెలిపారు. వ్యవసాయానికి అవసరమైన నీటితో పాటు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడంలోనూ ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని మంత్రి పేర్కొన్నారు. అదుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే పంటలు వేసిన రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని చెప్పారు. అయితే, భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ఉండేందుకు రైతులు యాసంగి సాగుపై పునరాలోచన చేయాలని కోరారు. నీటితో పాటు



విద్యుత్ వినియోగంలోనూ పొదుపు పాటించాలని పొంగులేటి సూచించారు. అవసరానికి మించి విద్యుత్‌ను ఉపయోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించాలని తెలిపారు.

## మైనారిటీల ఓట్ల తొలగింపునకు
# కుట్ర: కేటీఆర్ ఫైర్

ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల సంఘంపై విమర్శలు గుప్పించారు. ఈ ప్రక్రియ ద్వారా ఇప్పటివరకు 13 కోట్ల మంది మైనారిటీల ఓట్లను తొలగించినట్లు కేటీఆర్ ఆరోపించారు. దీనిపై ఢిల్లీలో యువత నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆందోళనల నేపథ్యంలో దేశ రాజధానిలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారని, పెట్రోల్ బంకులు, రహదారులను మూసివేశారని కేటీఆర్ పేర్కొన్నారు. నిరసనకారుల గొంతును నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇదే తరహా పరిణామాలు తెలంగాణలోనూ చోటుచేసుకునే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మైనారిటీలంతా ఐక్యంగా ఉండి ఓటు హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సరస్ మేళాలో పాల్గొన్న ఆమె మహిళల కోసం చేపడుతున్న పలు కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.

**మహిళలకు ప్రోత్సాహం**

మహిళలు స్వయంగా వ్యాపారాలు నిర్వహిస్తూ ఆదాయం పొందేలా ప్రభుత్వం వివిధ అవకాశాలను కల్పిస్తోందని సీతక్క చెప్పారు. ఇప్పటివరకు మహిళా సంఘాలకు రూ.67 వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందించినట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాలను వినియోగించుకుని వ్యాపార రంగంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు.

**విక్రయాలకు ప్రత్యేక వేదికలు**

శిల్పారామం పక్కన ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్‌లో 106 దుకాణాలను మహిళా సంఘాలకు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా 22 ఇందిరా మహిళా శక్తి భవనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు పెంచడం, వారి ఆదాయాన్ని మెరుగుపరచడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికాన్ని తగ్గించాలంటే మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం ముఖ్యమని సీతక్క అభిప్రాయపడ్డారు. అందుకే మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం సరస్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి.. ప్రతి కుటుంబం ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహిళల ఆర్థిక పురోగతితోనే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

# రైతు పట్ల అనుచిత వ్యాఖ్యలు..

### గజ్వేల్ తహసీల్దార్ పై సస్పెన్షన్ వేటు

**"పురుగుల మందు తాగలేదా?"**
**అంటూ అధికారి చేసిన వ్యాఖ్యల వీడియో వైరల్**

**ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ**

సిద్దిపేట జిల్లాలో ఓ రైతు పట్ల అమానవీయంగా, అనుచితంగా వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. భూ వివాదం విషయమై తనను కలిసేందుకు వచ్చిన రైతును కించపరిచేలా మాట్లాడాడంటూ గజ్వేల్ తహసీల్దార్ చిట్టంపల్లి స్వామిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే.. గజ్వేల్ మండలం మక్త మాసన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు యేసు, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) భూ సేకరణ పరిహారం విషయంలో తన బంధువులతో ఉన్న వివాదంపై మాట్లాడేందుకు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో కలిసి ఆయన తహసీల్దార్ స్వామిని కలిశారు. రైతు తన సమస్యను వివరిస్తుండగా, అధికారి స్పందించిన తీరు తీవ్ర వివాదాస్పదమైంది. "ఇంకా బతికే ఉన్నావా? పురుగుల మందు తాగలేదా?" అంటూ తహసీల్దార్ రైతును ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే అలా అన్నారా అని ప్రశ్నించగా.. "అవును, ఉద్దేశపూర్వకంగానే అన్నాను" అని అధికారి బదులివ్వడం వీడియోలో స్పష్టంగా రికార్డయింది.

# 2027లో గోవాలో కాంగ్రెస్‌దే అధికారం..



రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతోందని ఆరోపించారు. యువతకు ఉపాధి కల్పన, మాదకద్రవ్యాల నియంత్రణ, భూముల పరిరక్షణ వంటి అంశాలపై అధికార పార్టీని నిలదీశారు. గోవాలో డ్రగ్స్ సమస్య తీవ్రంగా ఉందని రేవంత్ రెడ్డి విమర్శించారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగాన్ని తగ్గిస్తామని చెబుతున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. గోవాలో పరిస్థితిని ఎందుకు చక్కదిద్దలేకపోతున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు రవాణా అవుతున్న డ్రగ్స్‌లో గోవా నుంచి వచ్చేవి కూడా ఉన్నాయని ఆరోపించారు. నిరుద్యోగ సమస్య యువతను ఇబ్బందులకు గురిచేస్తోందని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల వ్యాప్తిని అడ్డుకుంటూనే యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గోవాలో భూముల పరిరక్షణ అంశాన్ని ప్రస్తావిస్తూ, బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే స్థానిక ప్రజల ఆస్తులకు ముప్పు ఏర్పడుతుందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల పేర్ల తొలగింపులోనూ అక్రమాలు జరుగుతున్నాయని అనుమానాలు వ్యక్తం చేశారు. బీజేపీ రాజకీయంగా ప్రజలను విభజిస్తోందని విమర్శించారు. బీజేపీని రావణుడితో పోల్చిన రేవంత్ రెడ్డి.. ఆ పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్ అవసరమని వ్యాఖ్యానించారు. 2027 ఎన్నికల్లో తమ పార్టీకి అవకాశం ఇవ్వాలని గోవా ప్రజలను కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యను నియంత్రించడం, యువతకు ఉపాధి కల్పించడం, భూములను కాపాడటం తమ రాజకీయ ప్రాధాన్యాలని ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ బరిలో ఎవరికి అవకాశం?

అభ్యర్థుల ఖరారుపై తుది నిర్ణయం పార్టీ పెద్దలదేనని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు కార్యక్రమంపై పార్టీ నాయకులు ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు రాంచందర్ రావు చెప్పారు. ఈ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను దృష్టిలో ఉంచుకుని నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని వివరించారు. మరోవైపు, రాంచందర్ రావు అధ్యక్షతన రాష్ట్ర బీజేపీ ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా పరిపాలనలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. రాష్ట్రంలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ వెలువడగా, కాంగ్రెస్ ఇప్పటికే తన అభ్యర్థులను ప్రకటించింది. బీఆర్ఎస్ కూడా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ జాబితా ఎప్పుడు వెలువడుతుందనే అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

# రూ.2,052 కోట్లతో 'అడవితల్లి బాట 2.0'ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

పనులను చేపడుతున్నట్లు ప్రకటించారు. వీటి ద్వారా 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల రహదారులతో పాటు 45 వంతెనలను నిర్మించనున్నట్లు వెల్లడించారు. రంపచోడవరం నియోజకవర్గంలోని కాకవాడ గ్రామంలో ఆదివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయ కోణంలో చూడటం లేదని, ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని పేర్కొన్నారు.

**గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు**

కాకవాడ, రాకోట, సువర్లవాడ, వేములకొండ గ్రామాలను అనుసంధానించే 3.4 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.2.29 కోట్లతో శంకుస్థాపన చేశారు. గిరిజన ప్రాంతాల్లో కొండలను తొలచి రహదారులు నిర్మించాల్సి వస్తుందని, పనుల నాణ్యతపై స్థానికులు పర్యవేక్షణ చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అటవీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి రోడ్లు, సెల్ టవర్ల నిర్మాణాలను పూర్తిచేస్తామని చెప్పారు. గిరిజన కుటుంబాలకు ఆదాయం పెంచేందుకు ఉద్యానవనాలు, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడంతో



పాటు మొబైల్ కనెక్టివిటీని విస్తరిస్తామని వివరించారు.

**విద్య, వైద్యానికి నిధులు**

రాకోట గ్రామంలో నిర్వహించిన ప్రజా వినతుల కార్యక్రమంలో పలు సమస్యలు మంత్రి దృష్టికి వచ్చాయి. వీటిపై స్పందిస్తూ గ్రామ పాఠశాల అభివృద్ధికి రూ.20 లక్షలు, ఆరోగ్య కేంద్రానికి రూ.15 లక్షలు, హనుమాన్ ఆలయానికి రూ.20 లక్షలు కేటాయించారు. చుట్టుపక్కల గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్య కేంద్రాల నిర్మాణానికి వివిధ పథకాల కింద సుమారు రూ.5 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. అంతకుముందు స్థానిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వెదురు ఉత్పత్తుల తయారీపై ఆధారపడిన కుటుంబాలతో సమావేశమై ప్రభుత్వ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద రైతులకు వ్యవసాయ పరికరాలను అందజేశారు.

**రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి**

వైసీపీ మద్దతున్న గ్రామ పంచాయతీలకు కూడా నిధులు అందేలా చర్యలు తీసుకున్నామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. గ్రామాల అభివృద్ధికి పార్టీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేయడం, అనంతరం తొలగించడం కోసం ప్రజాధనం వృథా అయిందని విమర్శించారు. ఆ నిధులను గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి వినియోగించి ఉంటే ప్రజలకు మేలు జరిగేదని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు చేసిన కృషిని గుర్తించి స్థానిక ఎన్నికల్లో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కూటమి నేతలకు విజ్ఞప్తి చేశారు. పొత్తు ధర్మాన్ని పాటిస్తూ కార్యకర్తల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు.

# విజయవాడ ఉత్సవాలపై సీఎం ఫోకస్..

### భక్తుల రాకపై ప్రత్యేక దృష్టి

ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు, పలువురు ప్రముఖులు రానున్నందున సాధారణ భక్తులకు దర్శన సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం సూచించారు. వీఐపీల పర్యటనల సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తే ముందుగానే ప్రజలకు తెలియజేయాలని, ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దసరా వేడుకలు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.



**13 నుంచి సరస్ మేళా**

పున్నమి ఘాట్‌లో అక్టోబర్ 13 నుంచి 31 వరకు జాతీయ సరస్ మేళా-2026 జరగనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకానున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. మేళాలో దేశవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయాలు, ప్రదర్శన కోసం 576 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. వాటిలో 208 స్టాళ్లు ఏపీకి కేటాయించారు. రాష్ట్ర మహిళా పారిశ్రామికవేత్తలు 'స్వయం ఏపీ' బ్రాండ్ ద్వారా తమ ఉత్పత్తులను విస్తృతంగా మార్కెట్ చేసుకునేలా అవసరమైన సహకారం అందించాలని సీఎం తెలిపారు.

**విజయవాడ ఉత్సవ్-2.0 నిర్వహణ**

పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరగనున్న విజయవాడ ఉత్సవ్-2.0లో స్థానిక కళలు, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ వేడుకలకు వచ్చే భక్తులు, పర్యాటకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. వరుస ఉత్సవాల వల్ల స్థానిక ఆర్థిక కార్యకలాపాలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమీక్షలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. ఇదేం పాలన?

విద్యుత్ సరఫరా, సాగునీటి నిర్వహణలో లోపాల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేటకు రావాల్సిన అభివృద్ధి పనులను కొడంగల్‌కు తరలించారని హరీశ్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతంపై వివక్ష చూపుతోందని విమర్శించారు. తాను రాజకీయాల్లో ఉన్నా లేకపోయినా సిద్దిపేట ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి సంవత్సరాల్లో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా అందేదని గుర్తుచేశారు. ప్రస్తుతం విద్యుత్ కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గును ముందుగానే నిల్వ చేసుకోలేకపోయారని హరీశ్ రావు



ఆరోపించారు. ఎల్‌నినో ప్రభావం గురించి ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వ్యవసాయ మోటార్లకు ఎనిమిది గంటలపాటు మాత్రమే విద్యుత్ అందిస్తే తపస్‌పల్లి రిజర్వాయర్ నిండటం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. శ్రీశైలం, గోదావరి, కన్నెపల్లి ప్రాంతాల్లో నీటి లభ్యత ఉన్నప్పటికీ మోటార్లు నడపకపోవడం వల్లే కొరత ఏర్పడిందని ఆయన ఆరోపించారు. మరోవైపు, ఏపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని కుప్పం ప్రాంతానికి తరలిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో కొనసాగి ఉంటే హుస్నాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేవారమని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో సాధించిన ప్రగతిని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శించారు.

# ఖర్జూరం గింజల కాఫీ.. నో కెఫీన్.. రుచికరం, ఆరోగ్యం.. ఇలా ప్రిపేర్ చేసుకోండి



మనం రకరకాల కాఫీలు తాగుతాం. అవన్నీ కాఫీ గింజలతో తయారయ్యేవి. కానీ ఎప్పుడైనా ఖర్జూరం గింజలతో చేసిన కాఫీ తాగారా? చాలా బాగుంటుంది. దీని వల్ల ప్రత్యేక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఈ కాఫీ ఎలా చెయ్యాలో తెలుసుకోండి. ఖర్జూరం గింజల్ని పారేస్తున్నారా? ఆ గింజలే మీకు సూపర్ కాఫీ ఇస్తాయి! హైదరాబాద్‌లో ఉదయం కాఫీ తాగకుండా రోజు మొదలు పెట్టడం ఎంత కష్టమో మనకు తెలుసు. కానీ కాఫీ లోని కెఫీన్ వల్ల నిద్ర సరిగా పట్టదు. గుండెలో బరువు, ఏసీడిటీతో ఇబ్బంది పడేవాళ్లు చాలా మంది ఉన్నారు. అందుకే ఇప్పుడు ఒక సూపర్ ఆల్టర్నేటివ్ ఉంది. అదే ఖర్జూరం గింజల కాఫీ! ఖర్జూరం గింజల్ని వేయించి, పొడి చేసి, కాఫీలా తయారు చేసుకోవచ్చు. ఇందులో కెఫీన్ ఉండదు. రుచి నట్స్ తిన్నట్లుగా బాగుంటుంది, ఆరోగ్యానికి ఎన్నో లాభాలు ఉన్నాయని ప్లాంట్ యూ రిపోర్ట్ చేసింది. ఖర్జూరం గింజల కాఫీ పొడిని మనం ఆన్‌లైన్‌లో కొనుక్కోవచ్చు. 100 గ్రాముల ప్యాకెట్ సుమారు రూ. 200 ఉంటుంది. మనీ సేవ్ చేసుకోవాలి అనుకుంటే, ఇంట్లోనే సొంతంగా చేసుకోవచ్చు. సాధారణంగా మనం ఖర్జూరం తిని, గింజల్ని పారేస్తాం. అవి గట్టిగా ఉంటాయి. వేస్ట్ అనుకుంటాం. కానీ ఇప్పుడో కొత్త ట్రెండ్ మొదలైంది. ఆ గింజల్ని సరైన పద్ధతిలో వేయించి గ్రైండ్ చేస్తే అద్భుతమైన కాఫీ పొడి వస్తుంది. ఇది కెఫీన్ ఫ్రీ అయినందున ఎవరైనా తాగవచ్చు. గర్భిణీలు, బీపీ, షుగర్, ఇన్సోమ్నియా ఉన్నవాళ్లు కూడా వాడొచ్చని చీణుఎ రిపోర్ట్ చేసింది. ఈ కాఫీలో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. బాడీలో చెడు వ్యర్థాల్ని తొలగిస్తాయి. ఫైబర్ ఎక్కువ కాబట్టి జీర్ణక్రియ మెరుగవుతుంది, మలబద్ధకం సమస్య తీరుతుంది. బ్లడ్‌లో షుగర్ లెవెల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిక్ పేషెంట్లకు మంచిదని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ కాఫీ.. గుండె, లివర్, కిడ్నీలను కాపాడుతుంది. ఇది – జీరో వేస్ట్ లాంటిది. ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు, ఖర్చు దాదాపు లేనట్లే. రుచి మాత్రం.. డ్రై ఫ్రూట్స్ తిన్నట్లుగా.. నట్టీగా.. కొద్దిగా తియ్యగా.. సాధారణ కాఫీలాగానే అనిపిస్తుంది. ఏ ఆహారమైనా పాజిటివ్ ఉన్నట్లే, నెగెటివ్ అంశాలూ ఉంటాయి. ఖర్జూరం గింజల కాఫీని ఎక్కువగా తాగితే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. గింజల్ని సరిగా క్లీన్ చేయకపోయినా లేదా ఓవర్ రోస్ట్ చేస్తే రుచి పాడవుతుంది. ఒక చిన్న కేస్ స్టడీలో ఈ కాఫీకీ, పోర్టల్ వైన్ థ్రాంబోసిస్‌కీ సంబంధం ఉండవచ్చని చెప్పారు. కాబట్టి ఈ కాఫీ తాగేముందు.. తాగాలో, వద్దో డాక్టర్ సలహా తీసుకోవాలి. ఐతే.. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ కాఫీని కొద్ది మోతాదులో తాగితే మంచిదే. మరి దీన్ని ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం. సుమారు 15 నుంచి 30 ఖర్జూరం గింజలు తీసుకోండి. ఓవెన్ లేదా స్టవ్ కడాయి, కాఫీ గ్రైండర్ లేదా మిక్సీ ఉండాలి. ఎలా చెయ్యాలంటే.. ముందుగా గింజల్ని నీళ్లతో బాగా కడగండి. ఖర్జూరం గుజ్జు, పొర అంటుకుని ఉంటే పూర్తిగా తీసేయండి. తర్వాత 1, 2 రోజులు గాలిలో, ఎండలో ఆరబెట్టండి. తర్వాత ఓవెన్‌లో 180–200ీజ (350–400ీఫ) దగ్గర 25 నుంచి 45 నిమిషాలు వేయించండి. లేదా కడాయిలో మీడియం ఫ్లేమ్ మీద నిరంతరం కదుపుతూ వేయించండి. డార్క్ బ్రౌన్ అయ్యే వరకు, కాఫీ వాసన వచ్చే వరకూ వేయించండి. తర్వాత పూర్తిగా చల్లారనివ్వండి. కాఫీ గ్రైండర్ లేదా మిక్సీలో.. ఫైన్ పౌడర్‌గా గ్రైండ్ చేయండి. ఎయిర్‌టైట్ జార్‌లో నిల్వ చేయండి. 2 నుంచి 4 వారాలు తాజాగా ఉంటుంది. 1 నుంచి 2 టీస్పూన్ల పౌడర్‌ని వేడి నీళ్లలో వేసి 5 నుంచి 10 నిమిషాలు ఉడకనివ్వండి. ఇప్పుడు ఫిల్టర్ చెయ్యండి. అందులో ఆల్రెడీ కాచిన, వేడి పాలను పోసి, పంచదార కలిపి తాగవచ్చు. కొంతమంది చక్కెర బదులు ఖర్జూర సిరప్ కలుపుకుంటారు.



# పిల్లల పెంపకంలో మీరు చేసే పెద్ద తప్పు ఇదే..

పిల్లలకు కార్లు, బస్సులు, కాస్ట్లీ స్కూల్ ఫీజులు కడితే సరిపోతుందా? వసతులు కల్పించినా చదువులో వెనుకబడే పిల్లల వెనుక ఉన్న ఆ కోతి కథా సీక్రెట్, వారిని సక్సెస్ బాటలో నడిపించే పక్కా లేటెస్ట్ పేరెంటింగ్ టిప్స్ ఇప్పుడు తెలుసుకోండి... ప్రస్తుత పోటీ ప్రపంచంలో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల చదువు, భవిష్యత్తు విషయంలో విపరీతమైన ఆందోళనకు గురవుతుంటారు. పక్కింటి పిల్లవాడు క్లాస్ ఫస్ట్ వచ్చినా, చుట్టాల అబ్బాయి పెద్ద ఉద్యోగం సంపాదించినా.. వెంటనే తమ పిల్లలను వారితో పోల్చడం మొదలుపెడతారు. “నీకు అన్ని వసతులు కల్పించాను, మంచి స్కూల్లో సీటు ఇప్పించాను, ఫీజులు కట్టాను, అయినా నువ్వెందుకు సాధించలేకపోతున్నావు?” అంటూ పిల్లలపై మానసిక ఒత్తిడిని పెంచుతుంటారు. అయితే పిల్లల విజయం అనేది కేవలం వసతులు కల్పించడం వల్ల మాత్రమే రాదని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ శైలజ స్పష్టం చేస్తున్నారు. దీని వెనుక తల్లిదండ్రులు చేయాల్సిన అసలైన కృషి ఎంత ఉందో ఒక చిన్న ఆసక్తికరమైన కథ ద్వారా ఇప్పుడు క్లియర్ గా తెలుసుకుందాం. చేపలు పట్టేవాడు – కోతి కథ... ఒక ఊరిలో ఒక చేపలు పట్టే వ్యక్తి ఉండేవాడు. అతను చాలా నైపుణ్యంతో, ఒడుపుగా తన వలని గుండ్రంగా నీటిలోకి విసిరేవాడు. కొంతసేపటి తర్వాత వలను పైకి లాగగా.. అందులో ఎన్నో అందమైన, వెండి రంగులో మెరిసిపోయే చిన్న చిన్న చేప పిల్లలు దొరికాయి. వాటన్నిటినీ బుట్టలో వేసుకుని అతను విశ్రాంతిగా పడుకున్నాడు. ఈ దృశ్యాన్ని చెట్టు మీద ఉన్న ఒక కోతి గమనించింది. అది మనసులో ఇలా అనుకుంది: “ఆ మనిషి లాగే నాకు కూడా రెండు చేతులు ఉన్నాయి కదా! నేను కూడా వలని అలా విసిరి సులభంగా చేపలను పట్టేయగలను.” ఆ మనిషి నిద్రిస్తున్న సమయంలో కోతి మెల్లగా కిందకు దిగి, వలను తీసుకుంది. అయితే దానికి వల వేయడం తెలియకపోవడంతో, వలను అటు ఇటు తిప్పి విసిరేసరికి అది తిరిగి దానికే చుట్టుకుపోయింది. కోతి అందులో నుంచి బయటపడటానికి ఎంత తన్నుకుందో.. అంత గట్టిగా వలలో చిక్కుకుపోయింది. అప్పుడే నిద్ర లేచిన ఆ మనిషి కోతిని చూసి, దానిని వల నుండి విడిపించాడు. తల్లిదండ్రులు గమనించాల్సిన 5 పక్కా పేరెంటింగ్ నియమాలు.. కేవలం డబ్బు సంపాదించి, వస్తువులను సమకూర్చితే సరిపోదు. మీ పిల్లలు భవిష్యత్తులో పెద్ద విజయాలు సాధించాలంటే తల్లిదండ్రుల వైపు నుండి కింది 5 రకాల సాధన, కృషి ఎంతో అవసరం. చిన్నప్పటి నుంచి పిల్లలతో కలిసి కూర్చోవడం అలవాటు చేసుకోవాలి. వారి దైనందిన కార్యకలాపాలలో భాగస్వాములు కావాలి. నిలకడ నేర్పడం: పిల్లలకు చిన్నతనం నుంచే ఏ పనిపైనైనా నిలకడ, ఏకాగ్రత వచ్చేలా శిక్షణ ఇవ్వాలి. ఇందుకోసం వారితో బ్రెయిన్ పజిల్స్ లాంటి ఆటలను ఆడించాలి. వారితో క్రమం తప్పకుండా ప్రతిరోజూ మాట్లాడాలి. వారి మనసులో ఏముందో, వారు పడుతున్న ఇబ్బందులు ఏంటో ప్రేమగా అడిగి అర్థం చేసుకోవాలి. ప్రతి బిడ్డ మానసిక స్థితి ఒకేలా ఉండదు.



# బ్లూ చీజ్‌లో ఫంగస్ ఎందుకు ఉంటుంది..? కుళ్ళిపోయినట్లుగా ఉన్న ఎందుకు ఇష్టంగా తింటారు..?



మొజరెల్లా, చెడ్డార్ , ఫెటా వంటి చీజ్ రకాలతో పాటు, ఆకుపచ్చ-నీలం రంగు గీతలు లేదా చారలతో ప్రత్యేకంగా కనిపించే ‘బ్లూ చీజ్’ కూడా మార్కెట్‌లో లభిస్తుంది. పిజ్జాలో అయినా, శాండ్‌విచ్‌లలో అయినా చీజ్‌ను ఎంతో ఇష్టంగా తింటారు. మొజారెల్లా, చెడ్డార్, రికోటా, ఫెటా , కాటేజ్ చీజ్ వంటి అనేక రకాల చీజ్‌లు ఉన్నాయి. వాటిలో ప్రతిదానికీ దాని ప్రత్యేకమైన రుచి ఉంటుంది. అయితే మార్కెట్లో “బ్లూ చీజ్” కూడా లభిస్తుందని మీకు తెలుసా? ఇది పసుపు రంగులో ఉండి, దానిపై ఆకుపచ్చ-నీలి రంగు మచ్చలు ఉంటాయి. ఈ ప్రత్యేకమైన రంగు శిలీంధ్రం (ఫంగస్) వల్ల వస్తుంది. అయితే దీని అర్థం చీజ్ శిలీంధ్రం వల్ల పాడైపోయిందా? ప్రజలు ఈ చీజ్‌ను అంతగా ఇష్టపడి తినడానికి కారణం ఏమిటి? ఇక్కడ తెలుసుకోండి. బ్లూ చీజ్ తన ప్రత్యేకమైన ఆకృతి, రంగును నుండి పొందుతుంది. ఇవి తినదగిన శిలీంధ్రాల రకాలు. ఈ కథనం న్యూస్18 గుజరాత్ నుండి సేకరించబడింది. ఈ ప్రత్యేకమైన రంగు శిలీంధ్రం (ఫంగస్) వల్ల వస్తుంది. అయితే దీని అర్థం చీజ్ శిలీంధ్రం వల్ల పాడైపోయిందా? ప్రజలు ఈ చీజ్‌ను అంతగా ఇష్టపడి తినడానికి కారణం ఏమిటి? ఇక్కడ తెలుసుకోండి. బ్లూ చీజ్ తన ప్రత్యేకమైన ఆకృతి, రంగును బట్టి పొందుతుంది. ఇవి తినదగిన శిలీంధ్రాల రకాలు. ఈ కథనం న్యూస్18 గుజరాత్ నుండి సేకరించబడింది. చీజ్ తయారీదారులు బ్లూ చీజ్ తయారీ ప్రక్రియలోనే ఈ శిలీంధ్రాన్ని ప్రవేశపెడతారు. దీనివల్ల చీజ్‌లోపల బూజు పెరుగుతుంది. ఈ శిలీంధ్రం చీజ్‌ను పాడుచేయకపోగా అందులోని కొవ్వులను, ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి, చీజ్‌కు దాని క్రీములాంటి ఆకృతిని, రుచిని అందిస్తుంది. బ్లూ చీజ్ ఉప్పగా, పుల్లగా ఉంటూ, మట్టి వాసనతో పాటు కొద్దిగా ఘాటైన రుచులను కలిగి ఉంటుంది. మొదట దీని రుచి కొంచెం వింతగా అనిపించవచ్చు. కానీ నాలుకకు అలవాటయ్యాక ప్రజలు దానిని ఇష్టపడటం ప్రారంభిస్తారు. బ్లూ చీజ్‌ను నేరుగా తినవచ్చు లేదా సలాడ్‌లు, పాస్తాలలోనూ, అలాగే తేనె , ఎండిన పండ్లతో కలిపి కూడా ఆస్వాదించవచ్చు. ఇది సాధారణ వంటకాలకు కూడా ఒక ప్రత్యేకమైన రుచిని జోడిస్తుంది. బ్లూ చీజ్ పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇందులో కాల్షియం, ప్రోటీన్ , విటమిన్- దీ12 ఉంటాయి. ఈ చీజ్ జీర్ణకోశ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్‌కు కూడా ఇది ప్రసిద్ధి చెందింది. బ్లూ చీజ్ చెఫ్‌లకు ఎంతో ఇష్టమైనది ఎందుకంటే దీనిని అతి తక్కువ శ్రమతో ఏ వంటకం రుచిని అయినా మెరుగుపరచడానికి ఉపయోగించవచ్చు.

# పార్లర్‌కు వెళ్లకుండానే ఇంట్లోనే బ్యూటీ డిటాక్స్.. వీకెండ్‌లో ఈ చిన్న పనులు చేయండి!



వీకెండ్‌లో ఇంట్లోనే సులభంగా చేయగల బ్యూటీ డిటాక్స్ చిట్కాలతో చర్మం, జుట్టుకు సహజమైన మెరుపును తీసుకురండి. డబుల్ క్లెన్సింగ్, ఫేస్ మాస్క్, హెయిర్ కేర్, మంచి నిద్ర వంటి అలవాట్లు మీ అందాన్ని మరింత మెరుగుపరుస్తాయి. వారం మొత్తం పని ఒత్తిడి, కాలుష్యం, మేకప్, ఎండ ప్రభావంతో చర్మం, జుట్టు తమ సహజ కాంతిని కోల్పోతాయి. అలాంటి సమయంలో వీకెండ్‌లో కొద్దిసేపు కేటాయించి సులభమైన బ్యూటీ డిటాక్స్ పాటిస్తే చర్మం తాజాగా, జుట్టు ఆరోగ్యంగా మారుతుంది. ఖరీదైన పార్లర్ ట్రీట్‌మెంట్లు అవసరం లేకుండానే ఇంట్లోనే ఈ చిట్కాలను అనుసరించి అందాన్ని మరింత పెంచుకోవచ్చు. వారం మొత్తం సన్‌స్క్రీన్, మేకప్ ఉపయోగించి ఉంటే ముందుగా ఆయిల్ బేస్డ్ క్లెన్సర్ లేదా క్లెన్సింగ్ బామ్‌తో ముఖాన్ని శుభ్రం చేయండి. అనంతరం మైల్డ్ ఫేస్‌వాష్‌తో మరోసారి కడిగితే దుమ్ము, మురికి, అదనపు నూనె పూర్తిగా తొలగిపోతాయి. దీంతో చర్మం తాజాగా కనిపిస్తుంది. చర్మంపై పేరుకుపోయిన మృత కణాలను తొలగించేందుకు వారానికి ఒక్కసారి మాత్రమే మైల్డ్ స్క్రబ్ లేదా మీ చర్మానికి సరిపోయే కెమికల్ ఎక్స్‌ఫోలియంట్ ఉపయోగించండి. గట్టిగా రుద్దడం వల్ల చర్మానికి చికాకు కలిగే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా చేయాలి. కొబ్బరి నూనె, బాదం నూనె లేదా ఆర్గాన్ ఆయిల్‌ను స్వల్పంగా వేడి చేసి తలకు, జుట్టుకు బాగా మసాజ్ చేయండి. కనీసం 30 నిమిషాల తర్వాత షాంపూతో తలస్నానం చేస్తే జుట్టు మృదువుగా, ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు ఎక్కువగా పొడిబారితే హెయిర్ మాస్క్ కూడా ఉపయోగించవచ్చు. అందరూ ఎక్కువగా ముఖంపైనే శ్రద్ధ పెడతారు. కానీ పెదవులు, చేతులకు కూడా సంరక్షణ అవసరం. లిప్ స్క్రబ్‌తో మృత కణాలను తొలగించి మంచి లిప్ బామ్ రాయండి. చేతులకు మాయిశ్చరైజింగ్ హ్యాండ్ క్రీమ్ ఉపయోగించడం వల్ల పొడిబారడం తగ్గుతుంది. ఆరోగ్యకరమైన చర్మానికి తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. రోజంతా ఎక్కువ నీరు తాగడంతో పాటు దోసకాయ, పుచ్చకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే రోజుకు 7 నుంచి 8 గంటల నాణ్యమైన నిద్ర శరీరానికి, చర్మానికి ఎంతో అవసరం. నిద్ర సమయంలో చర్మ కణాలు పునరుద్ధరణ చెందుతాయి. దీంతో మరుసటి రోజు ముఖం మరింత తాజాగా, కాంతివంతంగా కనిపిస్తుంది. సీజనల్ పండ్లు, తాజా కూరగాయలు, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. బయటి సంరక్షణతో పాటు లోపలి పోషణ కూడా సమానంగా అవసరం. వీకెండ్‌లో ఈ చిన్న చిన్న బ్యూటీ డిటాక్స్ అలవాట్లను పాటిస్తే ఖరీదైన ట్రీట్‌మెంట్లు లేకుండానే చర్మం, జుట్టు ఆరోగ్యంగా, కాంతివంతంగా మారతాయి. కొద్దిపాటి సమయాన్ని మీ కోసం కేటాయించడం ద్వారా సహజమైన అందాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చు.



నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక



# కాంగ్రెస్ ఒంటెత్తుపోకడ

**ఎన్నికల సంఘం(ఈసీ) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) మాటున చేసిన నిర్వాకంపైనా, ఈ విషయంలో మరో ఇద్దరు కమిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలను బేఖాతరు చేసినట్టు బయటపడిన వైనంపైనా నిరసనలు హోరెత్తుతున్నాయి. ఒకపక్క కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), ఇతర సంఘాలు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ రోజూ ఆందోళన నిర్వహిస్తుండగా మంగళవారం ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన సుమారు 300మంది ఎంపీలు 9 గంటలపాటు సెంట్రల్ ఢిల్లీలోని పార్లమెంటు నుంచి ఈసీ ప్రధాన కార్యాలయం నిర్వాచన్ సదన్ వరకూ...ఆ తర్వాత ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోనూ ర్యాలీ, ధర్నా నిర్వహించాయి. విపక్షాలన్నీ ఏకంకావటం ఇటీవల కాలంలో ఇది రెండోసారి. వ్యవస్థలు వ్యవహరించే తీరుపై కావొచ్చు, వాటి విధాన నిర్ణయాలపై కావొచ్చు... నిరసన తెలిపే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఉంటుంది.**

ఆ కర్తవ్యాన్ని విపక్షాలు నిర్వర్తించటం హర్షించదగిందే. కానీ నిరుడు నిరసనల్లో పాల్గొన్న తమిళనాడుకు చెందిన డీఎంకే ఎందుకు దూరమైంది? మధ్యలో కొన్నాళ్లు ఇండియా కూటమితో చెలిమి చేసినట్టే కనిపించిన ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) సైతం ఈసారి ఎందుకు మాయమైంది? ఆ రెండు పార్టీల వైఖరులూ మారడానికి కారణం ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ వ్యవహార శైలే కారణమన్నది రహస్యమేమీ కాదు. ఎక్కడిదాకానో అవసరం లేదు. మంగళవారంనాటి నిరసనలో తొలుత ఉత్సాహంగా పాల్గొన్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), కొన్ని ఇతర పార్టీలు సైతం మధ్యలో హఠాత్తుగా అలిగి, దానికి దూరం కావటం కాంగ్రెస్ ఒంటెత్తు పోకడల పర్యవసానమే.

పన్నెండేళ్లుగా కేంద్రంలో అధికారంలో కొనసాగుతూ, సంస్థాగతంగా పటిష్టంగా ఉన్న బీజేపీని ఢీకొనటం తనవల్లే సాధ్యమని కాంగ్రెస్ నమ్ముతోంది. మంచిదే. కానీ తాను బాధ్యతాయుతంగా మెలగాలని అది భావించటంలేదు. తమిళనాడు ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్యపక్షం డీఎంకేతో కలిసి పోటీచేసి, అది ఓడిపోగానే ప్లేటు ఫిరాయించి ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ నాయకత్వంలోని టీవీకేతో చేతులు కలపటం సూత్రబద్ధ రాజకీయమేనా? తమకు మద్దతు పలికే వర్గాల ఓట్లు ఈసీ అక్రమంగా తొలగించటంవల్లే ఓడిపోయామని ఒకపక్క డీఎంకే చెబుతుండగా, మద్దతుగా నిలవాల్సిన మిత్రధర్మాన్ని కాంగ్రెస్ ఎలా విస్మరించింది? ఆప్ విషయంలోనూ అంతే. కేంద్రంలో తన పాలనలోని అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం నుంచి ఆప్ ఆవిర్భవించింది. కాంగ్రెస్‌కు లోలోన ఆ దుగ్ధ ఉంటే ఉండొచ్చు. పైగా ఢిల్లీలోనూ, పంజాబ్‌లోనూ తన వర్గాల ఓట్లే అది కొల్లగొడుతున్నదన్న ఆగ్రహం సరేసరి. అందుకే దాన్ని బీజేపీ--బీ టీంగా చిత్రిస్తోంది. మరి ఆంధ్రప్రదేశ్‌లో తాను చేస్తున్నదేమిటి? అక్కడ ఎన్డీయే కూటమిలోని టీడీపీతో లాలూచీ పడటాన్ని ఎలా చూడాలి? 2024 ఎన్నికలనాటి అవకతవకలపై పార్లమెంటులో రాహుల్ మాటమాత్రంగానైనా ప్రస్తావించారా? ఈ మౌనం సీఎం చంద్రబాబు కోసం కాదా?ఒకపక్క ఇండియా కూటమికి నాయకత్వం వహించే అర్హత తనకే ఉన్నదంటూ ఇలాంటి తెరచాటు వ్యవహారాలు నడపటం అనైతికమని, తన ఏలుబడిలోని రాష్ట్రాల్లో ఫిరాయింపుల్ని ప్రోత్సహిస్తున్న తీరు కూడా ఈ కోవలోకే వస్తుందని అది గుర్తించటం లేదు. మంగళవారంనాటి ఉదంతంలో నిర్వాచన్ సదన్ దగ్గర ధర్నాకు ముందుగా నిర్ణయించుకున్నాక, చెప్పాపెట్టకుండా ఆకాశవాణి ప్రాంగణంలోకి దూసుకెళ్లటం, ఇతర పక్షాలకు చెప్పకపోవటం ఉద్దేశపూర్వకంగా చేసిందేనని టీఎంసీ, ఇతర పక్షాలూ భావించటంలో తప్పేం లేదు. తాను మాత్రమే బీజేపీపై పోరాడుతున్నానన్న అభిప్రాయం కలిగించటానికే ఇలా చేసిందని ఆ పార్టీలు అలిగాయి. ఈ దశలో చీలిక జాడలు కనబడకూడదని మళ్లీ సర్దుకున్నాయి. పుట్టింది కొన్ని నెలలే అయినా...సంస్థాగతంగా పటిష్టంగా లేకున్నా సీజేపీ పిలుపిస్తే వేలకొలదీ జనం రావటమైనా, ఆప్‌లో కొన్నాళ్లు పనిచేయటం మినహా పెద్దగా రాజకీయ నేపథ్యంలేని అభిజిత్ దీప్కేకు జనం నీరాజనాలు పలకడమైనా ఎందుకో రాహుల్ గ్రహించాలి. సూత్రబద్ధమైన రాజకీయానికి కట్టుబడకపోతే తన మాటెలావున్నా, విపక్షాల ఉద్యమస్ఫూర్తి దెబ్బతింటుందని గుర్తించాలి.

**నిరుడు మాదిరిగానే ఈసారి కూడా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎంతగా అర్రులు చాచినా నోబెల్ శాంతి బహుమతి ఆయనకు దక్కలేదు. భారతీయ మూలాలున్న దక్షిణాఫ్రికా న్యాయవేత్త, మానవహక్కుల ఉద్యమకారిణి నవనీతం పిళ్లేను శాంతి పురస్కారానికి ఎంపిక చేశామని నోబెల్ కమిటీ శుక్రవారం చేసిన ప్రకటనను ప్రపంచవ్యాప్త మానవహక్కుల ప్రియులు హర్షించారు.**

1998లో చరిత్రాత్మక తీర్పునిచ్చిన ధర్మాసనంలో ఆమె ఉన్నారు. హేగ్‌లోని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుకు 2003నుంచి అయిదేళ్లపాటు పనిచేశారు. ఆ తర్వాత సమితి మానవహక్కుల హైకమిషనర్‌గా పనిచేశారు. ఇతర పురస్కారాల మాటెలావున్నా శాంతి బహుమతి ఎంపిక విషయంలో వ్యవహరించే తీరుపై ఎప్పటినుంచో ఫిర్యాదులున్నాయి. 1919లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఉడ్రో విల్సన్‌కూ, 1973లో అప్పటి అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్‌కూ, 2002లో మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్‌కూ, 2009లో ఒబామాకూ బహుమతులెలా ఇచ్చారో ఎవరికీ తెలియదు. నానాజాతి సమితిలో ప్రధాన పాత్ర పోషించినందుకు ఉడ్రో విల్సన్‌కు శాంతి బహుమతినిచ్చినా... అమెరికా ఆ అందుకైనా ఆయన శాంతి కోసం పాటుపడకపోగా, బుష్ మొదలెట్టిన యుద్ధాలను మరింత తీవ్రం చేశారు. 'అది ఎందుకిచ్చారో నాకే అర్థంకాలేద'ని అనంతరకాలంలో ఒబామా చెప్పారు. 'ఒబామాకున్న అర్హత ఆయన బుష్ కాకపోవటమే' అని చాలామంది అప్పట్లోనే ఎగతాళిగా అన్నారు. పిళ్లేకు పురస్కారం ఇవ్వటం ద్వారా నోబెల్ కమిటీ తన పాత పాపాలను కడిగేసుకుంది. ఆ బహుమతికి అర్రులుచాచిన ట్రంప్... విజేత నవనీతం రెండు విరుద్ధ భావజాలాలకూ, ఆచరణలకూ ప్రాతినిధ్యంవ హిస్తారు. అంతర్జాతీయ వ్యవస్థల్ని ఖాతరుచేయని వ్యక్తి ట్రంప్ అయితే... వాటి వైశిష్ట్యాన్ని చాటినవారు పిళ్లే. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టును ట్రంప్ వ్యతిరేకిస్తే... నవనీతం దానికి సారథి.

# 'నోబెల్ శాంతి'కి సరైన ఎంపిక



కండబలం ఉన్నదనీ, ప్రపంచ దేశాలను దోచుకొచ్చి పోగేసిన అపార సంపద, ఆయుధ సంపత్తి సొంతమని విర్రవీగి బడుగు దేశాలపై దండెత్తే దుర్నీతి రాజ్యమేలుతున్న కాలంలో మానవహక్కుల కోసం నిలబడి హంతకుల్ని వేలెత్తి చూపగల చేవ, సాహసం ప్రదర్శించేవారు నిస్సందేహంగా మహోన్నతులు. నవనీతం ఆ కోవకు చెందిన అరుదైన మహిళ. గాజాలో మూడేళ్లుగా మారణహోమం సృష్టిస్తూ, వేలాదిమంది మరణానికి, లక్షలాదిమంది క్షతగాత్రులు కావటానికి కారణమైన ఇజ్రాయెల్ ముసుగు తొలగించిన ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కమిషన్‌కు 2025లో ఆమె నేతృత్వం వహించారు. మహాకవి శ్రీశ్రీ 'కవితా... ఓ కవితా!' ఖండికలోని అపురూప ప్రయోగం 'అగ్ని సరస్సున వికసించిన వజ్రం' విశేషణానికి నవనీతం సరిగ్గా సరిపోతారు. తన బతుకంతా పోరాటమే ఊపిరిగా శ్వాసించిన ఆమె...బాల్యంలో దుర్భరదారిద్ర్యాన్ని చవి చూశారంటే... విద్యార్థినిగానే దక్షిణాఫ్రికా జాత్యహంకార ప్రభుత్వాన్ని ధిక్కరించారంటే చిన్న విషయం కాదు. 70వ దశకంలో భర్త గాబీ పిళ్లేతోసహా వందలమందిని అప్పటి పాలకులు ఉగ్రవాద చట్టం కింద నిర్బంధిస్తే వారి విడుదలకు చట్టబద్ధంగా పోరాడి ఆమె తొలి విజయాన్నందుకున్నారు. నాటల్‌లో 1967లో న్యాయవాద వృత్తిని ప్రారంభించిన తొలి మహిళ ఆమెనే. అటుపై దేశంలోనూ, అంతర్జాతీయంగానూ ఎన్నో ప్రాముఖ్యతగల ట్రైబ్యునళ్లకు సారథ్యంవహించి అసహాయులకు స్వరమై నిలిచారు. మహిళలపై సాగే లైంగిక హింసను నరమేధంగా పరిగణించాలని

సమితిలో చేరిందిలేదు. చిలీలో సైనిక కుట్రకు ప్రణాళిక రచించి, వియత్నాం యుద్ధాన్ని కొనసాగించి, కాంబోడియాపై బాంబులు కురిపించిన కిసింజర్‌కి ఇచ్చినప్పుడు ప్రపంచం నివ్వెరపోయింది. అఫ్ఘనిస్తాన్ ముజాహిదీన్లకు ఆయుధాలిచ్చి ఉగ్రవాదానికి బీజం వేసినవారు కార్టర్. శాంతి పురస్కారం ఇచ్చేనాటికి ఒబామా అధికారంలోకి వచ్చి ఎన్నాళ్లో కాలేదు. కనీసం

ఇజ్రాయెల్‌కు ట్రంప్ అండదండలందిస్తే... నవనీతం అందులోని హంతక స్వభావాన్ని బయటపెట్టారు. ట్రంప్‌ను నోబెల్‌కు సిఫార్సు చేసిన పాక్ తదితర దేశాలు 'ఆయన బలంద్వారా శాంతిని సాధించార'ని ప్రస్తుతిస్తే... నవనీతం జీవితమంతా బలహీనులకు స్వరమై నిలిచారు. మొత్తానికి నోబెల్ శాంతి కమిటీ ఈసారి తనను తాను గౌరవించుకుంది!

**నిత్యం చోటుచేసుకునే జాతీయ, అంతర్జాతీయ పరిణామాలూ, ప్రకృతి వైపరీత్యాలూ, వాటి పర్యవసానంగా ఏర్పడగల ఆర్థిక సంక్షోభాలపై దృష్టి పెట్టడమే, కలత పడటమే... అందుకు విరుగుడు ఆలోచించటమే రిజర్వ్ బ్యాంకు అసలు పని. గత కొన్ని నెలలుగా జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న ఆర్థికరంగ నిపుణులు రిజర్వ్ బ్యాంకు రెపో రేటు పెంచకతప్పదని అంచనా వేస్తున్నారు. నిజానికి ఆ విషయంలో కొంత ఆలస్యం అయిందన్నది కూడా వారి విశ్లేషణ. ఏమైతేనేం...రెపో రేటును పావు శాతం పెంచుతూ బ్యాంకు ద్రవ్య విధాన సంఘం(ఎంపీసీ) భేటీ బుధవారం నిర్ణయం తీసుకుంది.**

సరేసరి. గత తొమ్మిది నెలల్లో విదేశీ సంస్థాగత మదుపుదార్లు 4 లక్షల కోట్ల రూపాయలుపైగా వెనక్కు తీసుకున్నారని అంచనా. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు అంచనాలను దాటి 7.8 శాతానికి గెంతడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అంతర్జాతీయంగా సంక్షోభం ఉన్నా మన ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉండటమే కాదు...మెరుగైన దోవన వెళ్తున్నదని కేంద్రం ప్రకటించింది. మొన్న ఆగస్టుకు ద్రవ్యోల్బణం 4.82 శాతం ఉన్నదని లెక్కేశారు. మరి అప్పుడే రెపో రేటు పెంచాల్సివుండగా ఎందుకు ఆగినట్టని ఆర్థిక రంగ

# ఆచి తూచి 'రిజర్వ్' అడుగు!

దీనివల్ల గృహ, వాహన, వ్యక్తిగత, కార్పొరేట్ రుణాలపై వడ్డీ రేట్లు బాగా పెరుగుతాయి. మధ్యతరగతి జీవులు ఈఎంఐలకు అధికంగా చెల్లించకతప్పదు. మూడేళ్ల క్రితం రెపో రేటు పెంచాక ఇదే మొదటి పెంపు. ఇన్నాళ్లూ రెపో రేటులో ఎలాంటి మార్పు లేకుండా కొనసాగించటం... అటుపై కొంచెం కొంచెం తగ్గించుకుంటూ రావటమే అందరూ చూశారు. మొత్తానికి వడ్డీ రేటు 5.25 శాతం దగ్గర స్థిరపడింది. పావు శాతం పెంచటంతో ఇప్పుడది 5.50 శాతానికి చేరింది. కానీ ఇదింకా పెరుగుతుందన్న సంకేతాలిచ్చింది. మూడేళ్ల తటస్థంనుంచి 'క్రమానుగత కఠిన విధానం' దిశగా కదులుతున్నట్టు తెలిపింది. దసరా పండుగ సంరంభం సమీపిస్తుండగా తీసుకున్న ఈ నిర్ణయం సహజంగానే వినియోగదారుల కొనుగోలుశక్తిపై ప్రభావం చూపుతుంది. దాని తీవ్రత మరీ ఎక్కువ ఉండరాదని పావు శాతం పెంపునకు పరిమితమైంది. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక తీసుకుంటున్న నిర్ణయాలు అన్ని దేశాల ఆర్థికవ్యవస్థలనూ తలకిందులు చేస్తున్నాయి. విచక్షణారహితంగా విధిస్తున్న అదనపు సుంకాలు మనతో సహా ప్రపంచ దేశాలను కలవరపెడుతున్నాయి. ముడి చమురు ధరలు ఆకాశాన్నంటడానికి దారితీసిన పశ్చిమాసియా సంక్షోభం కూడా ఆయన పుణ్యమే.




నేనున్నానంటూ సూపర్ ఎల్ నినో కూడా ఇప్పుడే వచ్చిపడింది. సాగురంగాన్ని అది తీవ్రంగా దెబ్బతీస్తోంది. వీటన్నిటివల్లా కనుచూపు మేరలో ఆశాజనకమైన పరిస్థితుల జాడ ఉండబోదని అందరికీ తెలుస్తూనే ఉంది. ఆహారధాన్యాల ధరలు అలా పైపైకి పోవటమే తప్ప కిందికి దిగొస్తున్న దాఖలా లేదు. రూపాయి పతనం ఎన్నడూ లేనంతగా ఉంది. ద్రవ్యోల్బణం పెరగటంతో నిజ వేతనాలు గణనీయంగా పడిపోయాయి. మార్కెట్‌కి వెళ్లడం పాపం... జేబు ఖాళీ అవుతోంది. మధ్యతరగతి ఆదాయాలు పడిపోతుంటే... నిరుద్యోగ భూతం భయపెడుతోంది. స్టాక్ మార్కెట్లు

నిపుణులు వేస్తున్న ప్రశ్న హేతుబద్ధమైనదే. పరిస్థితులు బాగులేవన్నది నిజమే అయినా... ఆగస్టునాటికీ, ఇప్పటికీ వచ్చిన గణనీయమైన మార్పేమీ లేదు. సరఫరాకు సంబంధించిన ఒత్తిళ్లు లేదా డిమాండ్ పరమైన ఒత్తిళ్లు ఉన్నప్పుడే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రస్తుతం ఆ రెండూ లేవు. అయినా రేటు పెంచటమంటే ముందు జాగ్రత్త అనుకోవాలి. వృద్ధి రేటు లెక్క సరికాదని విభేదించినవారు గణనీయంగానే ఉన్నారు. ఆ మాటెలావున్నా 7.8 శాతం వృద్ధి రేటు అనేది నిర్భయంగా రెపో రేటు పెంచటానికి ఏ సెంట్రల్ బ్యాంకుకైనా అనువైనది. అది నేలచూపులు చూస్తుంటే పెంచితే అన్ని రకాల రుణాలపైనా వడ్డీ రేట్లు పెరిగి జనం మరింత కుంగుతారు. ఇలా బాగున్న వాతావరణమే పెంపుదలకు అనుకూలమని బ్యాంక్ భావించటంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఈ పెంపు ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేస్తుందా లేదా అన్నది చెప్పలేం. అదనపు లిక్విడిటీని అదుపు చేయటంద్వారా అది సాధ్యమేనని ఎంపీసీలోని మెజారిటీ సభ్యులు భావించారు. చూద్దాం... ఏమవుతుందో!



## ఇండిగో విమానంలో మంటలు...
# ఎమర్జెన్సీ ల్యాండింగ్

హైదరాబాద్: ఢిల్లీ-చెన్నై ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానంలో ఓ ప్రయాణికుడు పవర్ బ్యాంక్ నుంచి మంటలు వచ్చాయి. మంటలు గమనించిన విమాన సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. హుటాహుటీన మంటలను ఆర్పేసారు. అనంతరం ఎమర్జెన్సీగా విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. కాగా ప్రమాద సమయంలో విమానంలో 85 మంది ప్రయాణికులు ఉన్నారు. పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ఘటనపై ఎయిపోర్టు అథారిటీ దర్యాప్తు చేపట్టనున్నట్లు ప్రకటించింది.

# అపార్ట్‌మెంట్లకు ఫైర్ ఎన్‌ఓసీ..

**24 మీటర్ల వరకు మినహాయింపు**

**నివాస అపార్ట్‌మెంట్‌లకు ఫైర్ ఎన్‌ఓసీ ఎత్తు పరిమితి 18 నుంచి 24 మీటర్లకు పెంపు**

**కొత్త నిబంధన అక్టోబర్ 7 నుంచి అమల్లోకి రానున్నట్లు అధికారులు వెల్లడి**

**పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్య భవనాలకు పాత నిబంధనలే వర్తింపు**

**భవనం ఎత్తు ఒక్కటే ప్రమాదాన్ని నిర్ధారించదని అగ్నిమాపక నిపుణుల హెచ్చరిక**

**ప్రాథమిక భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని స్పష్టీకరణ**



తెలంగాణలో కొత్తగా నిర్మించే నివాస అపార్ట్‌మెంట్‌లకు సంబంధించి రాష్ట్ర అగ్నిమాపక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. భవన నిర్మాణానికి ముందు తీసుకోవాల్సిన ప్రొవిజనల్ ఫైర్ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (NOC) కోసం అవసరమైన కనీస ఎత్తు పరిమితిని 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు పెంచింది. ఈ సవరించిన నిబంధన అక్టోబర్ 7వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం, 18 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న నివాస భవనాలు నిర్మాణ అనుమతికి ముందే తప్పనిసరిగా ఫైర్ ఎన్‌ఓసీ పొందాల్సి ఉండేది. తాజా మార్పుతో 18 నుంచి 24 మీటర్ల మధ్య ఎత్తు ఉండే అపార్ట్‌మెంట్‌లకు (సుమారు 5 నుంచి 7 అంతస్తులు) కేవలం ఎత్తు కారణంగా ప్రొవిజనల్ ఎన్‌ఓసీ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. అయితే, ఈ సడలింపు కేవలం నివాస భవనాలకు మాత్రమే వర్తిస్తుంది. పాఠశాలలు, ఆసుపత్రులు, హోటళ్లు, హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు, కార్యాలయాలు, పరిశ్రమలు వంటి ఇతర భవనాలకు ప్రస్తుతం ఉన్న అగ్నిమాపక భద్రతా నిబంధనలే కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు. బిల్డర్ల సంఘాలతో జరిపిన సంప్రదింపులు, అలాగే ఇటీవల అమల్లోకి వచ్చిన నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ స్టాండర్డ్స్ (చీదీజు) 2026కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఏప్రిల్ 30న నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2016 స్థానంలో చీదీజు 2026ను అమల్లోకి తెచ్చింది. ఈ నూతన జాతీయ ప్రమాణాల్లో నివాస భవనాల అగ్నిమాపక భద్రతకు 24 మీటర్ల ఎత్తును ఒక ముఖ్యమైన కొలమానంగా నిర్దేశించారు. తక్కువ, మధ్యస్థాయి నివాస భవనాలపై నియంత్రణ భారాన్ని తగ్గించి, అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడమే ఈ మార్పు ముఖ్య ఉద్దేశమని తెలంగాణ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ వివరించారు.

**నిపుణుల హెచ్చరికలు**

అయితే, ఎన్‌ఓసీ పరిధిలోకి రానంత మాత్రాన భవనాలకు ప్రాథమిక అగ్నిమాపక భద్రతా ప్రమాణాల నుంచి మినహాయింపు ఉండదని అధికారులు తేల్చిచెప్పారు. నిర్మాణ సమయంలో ప్రమాదరహిత నిష్క్రమణ మార్గాలు, అత్యవసర లైటింగ్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఎలక్ట్రికల్ భద్రత వంటి ఏర్పాట్లను తనిఖీ చేసేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అంశంపై కౌన్సిల్ ఫర్ ఫైర్ అండ్ లైఫ్ సేఫ్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పి. అంచురి స్పందిస్తూ, కేవలం భవనం ఎత్తు మాత్రమే అగ్నిప్రమాద తీవ్రతను నిర్ణయించదని హెచ్చరించారు. నివాసితుల సాంద్రత, తరలింపు ఏర్పాట్లు, పొగను నియంత్రించే వ్యవస్థలు (స్మోక్ మేనేజ్‌మెంట్), ఫైర్ టెండర్లు భవనంలోకి ప్రవేశించడానికి ఉన్న మార్గాలు వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. 18 నుంచి 24 మీటర్ల ఎత్తు భవనాల్లో కూడా తప్పనిసరిగా సురక్షితమైన మెట్లు, ఎమర్జెన్సీ లైటింగ్, ఫైర్ అలారం వ్యవస్థలు, తగిన అగ్నిమాపక పరికరాలు ఉండాలని ఆయన నొక్కిచెప్పారు. అపార్ట్‌మెంట్లలో మెట్ల మార్గాలను, టెర్రస్‌లను మూసివేయడం, ఉమ్మడి ప్రదేశాల్లో సామాగ్రిని నిల్వ చేయడం, అనధికారిక విద్యుత్ మార్పులు, ఫైర్ టెండర్లకు అడ్డంగా వాహనాలు పార్క్ చేయడం వంటివి పెను ప్రమాదాలకు దారితీస్తాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన భద్రతా ప్రమాణాలను నివాసం ప్రారంభించాక కూడా నిరంతరం పాటించాలని వారు సూచిస్తున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం, 2025లో తెలంగాణలో 8,860కి పైగా అగ్నిప్రమాదాలు జరిగాయి. వీటిలో 160 మందికి పైగా మరణించారు. ఈ నేపథ్యంలో భద్రతా ప్రమాణాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం తగదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




## మరోసారి పెరగనున్న రీఛార్జ్ ధరలు?..

మొబైల్ ఫోన్ ఉపయోగిస్తున్న ప్రతి ఒక్కరికీ.. రీఛార్జ్ అనేది తప్పనిసరి ఖర్చుగా మారింది. ఇలాంటి సమయంలో ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా టెలికాం కంపెనీలు రీఛార్జ్ ధరలను మరోసారి పెంచడానికి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. సెంట్రమ్ ఇన్‌స్టిట్యూషనల్ రీసెర్చ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. రాబోయే నాలుగు నుంచి ఐదు నెలల్లో టెలికాం కంపెనీలు రీఛార్జ్ ధరలను 12 నుంచి 15 శాతం వరకు పెంచే అవకాశం ఉంది. అయితే.. ఇది కేవలం ఒక అంచనా మాత్రమే. ఇప్పటివరకు ఏ టెలికాం సంస్థ కూడా ధరల పెంపుపై అధికారిక ప్రకటన చేయలేదు. టెలికాం రంగంలో పోటీ తగ్గడం.. ధరలు పెరిగే అవకాశానికి ప్రధాన కారణంగా నివేదిక పేర్కొంది. ప్రస్తుతం ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా వంటి ప్రధాన ప్రైవేట్ కంపెనీలు మార్కెట్‌లో కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో కంపెనీలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి రీఛార్జ్ ప్లాన్ల ధరలను పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఒకవేళ 12 నుంచి 15 శాతం ధరల పెంపు అమలైతే.. ప్రస్తుతం రూ.299 ఉన్న రీఛార్జ్ ప్లాన్ ధర సుమారు రూ.335 నుంచి రూ.344 వరకు చేరవచ్చు. అదే విధంగా రూ.349 ప్లాన్ ధర దాదాపు రూ.391 నుంచి రూ.401 వరకు పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే. కంపెనీలు నిజంగా ధరలు పెంచితే ఏ ప్లాన్ ధర ఎంత మారుతుందనేది వాటి అధికారిక ప్రకటన తర్వాతే తెలుస్తుంది.

## కొత్త బైక్స్.. కేవలం రూ.4,999తో బుకింగ్!



ట్రయంఫ్ మోటార్‌సైకిల్స్ ఇండియా.. తన కొత్త బోన్నెవిల్ టీ40, టీ4 బైక్‌ల కోసం బుకింగ్స్‌ను ప్రారంభించింది. ఈ రెండు బైక్‌లు పాతకాలపు క్లాసిక్ లుక్‌తో పాటు ఆధునిక ఫీచర్లను కలిగి ఉన్నాయి. వీటిలో బోన్నెవిల్ టీ4 ధర రూ. 2.55 లక్షలు కాగా, బోన్నెవిల్ టీ40 ధర రూ. 2.80 లక్షలు (ఎక్స్‌షోరూమ్). ఈ రెండు బైక్‌లను ట్రయంఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్‌లో రూ. 4,999 చెల్లించి బుక్ చేసుకోవచ్చు. ఈ కొత్త ట్రయంఫ్ బైక్‌లలో 350 సీసీ, సింగిల్ సిలిండర్, లిక్విడ్ కూల్డ్ ఇంజిన్‌ను ఉపయోగించారు. ఈ ఇంజిన్‌లో కొన్ని మార్పులు చేయడంతో పాటు, ఛాసిస్, సస్పెన్షన్, ఇతర ఫీచర్లలో కూడా ప్రత్యేకమైన మార్పులు చేశారు. ముఖ్యంగా.. పాతకాలపు బైక్‌లను ఇష్టపడేవారికి వీటి డిజైన్ బాగా నచ్చే అవకాశం ఉంది. క్లాసిక్ లుక్‌తో పాటు ఆధునిక ఇంజిన్ టెక్నాలజీని అందించడం ఈ బైక్‌ల ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. భారత మార్కెట్‌లో ఈ కొత్త బోన్నెవిల్ బైక్‌లకు రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350, హోండా సీబీ350సీ, జావా 350, యెజ్డీ రోడ్‌స్టర్ వంటి బైక్‌ల నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే.. ఈ ప్రత్యర్థి బైక్‌లతో పోలిస్తే ట్రయంఫ్ బోన్నెవిల్ టీ4, టీ40 ధరలు కొంచెం ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ.. ప్రత్యేకమైన డిజైన్, బ్రాండ్ విలువ, ఇంజిన్ పనితీరుతో కస్టమర్లను ఆకట్టుకోవాలని ట్రయంఫ్ భావిస్తోంది.

## మస్క్‌కు అందుకే మంట!

**శ్రీధర్ వెంబు స్ట్రాంగ్ కౌంటర్**



ప్రపంచ కుబేరుడు, స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్‌కు భారత ఐటీ సంస్థ జోహో సీఈవో శ్రీధర్ వెంబు అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. తన శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యాపారం స్టార్‌లింక్‌కు భారత మార్కెట్‌లో తలుపులు తెరుచుకోకపోవడంతో అసహనానికి గురవుతున్న ఎలాన్ మస్క్.. భారత్ ఏకాధిపత్యాన్ని ప్రోత్సహిస్తోందని, పోటీకి అవకాశం కల్పించడం లేదంటూ.. భారతీయ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ గురించి, భారత ప్రభుత్వం గురించి విమర్శలు చేస్తూ ట్వీట్ చేశారు. దానికి శ్రీధర్ వెంబు ఘాటుగా స్పందించారు. మస్క్ పోస్ట్‌ను రీట్వీట్ చేస్తూ.. 'ప్రపంచంలోనే అతి తక్కువ డేటా ధరలు భారతదేశంలో ఉన్నాయి. ప్రయాణ సమయాల్లో ఎక్కడ వైఫై దొరుకుతుందా అని ఆతృత పడకుండా నా కంప్యూటర్‌కు నా ఫోన్ డేటాను లింక్ చేసుకుని పనిచేసుకోగలను. డేటా ధరలు అందుబాటులో ఉండటంతో చాలా మంది భారతీయుల దగ్గర పెద్ద డేటా ప్లాన్లతో డ్యూయల్ సిమ్ ఫోన్లు ఉంటాయి' అంటూ రాసుకొచ్చారు. ఇంకా భారతదేశంలో ప్రపంచంలో మందుల ధరలు తక్కువగా ఉంటాయని, అందుకే బయటి దేశాలవాళ్లు ఇక్కడికి వచ్చి మందులు కొనుక్కుంటారని పేర్కొన్నారు. ఇక ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చుతో కూడిన చెల్లింపు వ్యవస్థ యూపీఐ భారత్‌లోనే ఉందన్నారు. పోటీ గురించి మాట్లాడుతున్న మస్క్.. తన ఎలక్ట్రిక్ కార్ల సంస్థ టెస్లాకు చైనా నుంచి పోటీ లేకుండా రక్షణ కల్పించుకుని అమెరికా మార్కెట్‌లో ఎక్కువ ధరలు ఉండేలా చేసుకున్నారన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో ఏ రంగంలోనూ ఏకాధిపత్యానికి అవకాశం లేకుండా, అన్ని రంగాల్లో ఆరోగ్యకరమైన పోటీకి అవకాశం కల్పిస్తున్నారన్నారు. అందుకే దేశంలో ధరలు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయన్నారు.

## విమాన ప్రయాణికులకు షాక్

**ఎయిర్ ఇండియా, ఏఐ ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ నిర్ణయం**




న్యూఢిల్లీ: జెట్ ఇంధన ధరలు భారీగా పెరగడంతో విమానయాన సంస్థలు ప్రయాణికులపై అదనపు భారం మోపుతున్నాయి. ఎయిరిండియా, ఏఐ ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ ఇంధన సర్‌చార్జీలు పెంచాయి. ఈ పెంపుదల నేటి(9) నుంచి అమల్లోకి రానుంది. పెరుగుతున్న నిర్వహణ వ్యయాలను కొంత మేర భర్తీ చేసుకునేందుకు విమానయాన సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. దీంతో విమాన టికెట్ ధరలు మరింత పెరిగే అవకాశముంది. ప్రస్తుతం ఎయిరిండియా, ఏఐ ఎక్స్‌ప్రెస్.. దేశీ సర్వీసులపై దూరం ఆధారంగా ఇంధన సర్‌చార్జీలను రూ. 400 నుంచి 1,200 వరకూ సవరించాయి. అంతర్జాతీయ విమానాలపై 55--215 డాలర్ల మధ్య సర్‌చార్జీలను విధిస్తున్నాయి. అయితే ఆకాశ ఎయిర్ దేశీ విమాన సర్వీసులపై తిరిగి చార్జీల విధింపును చేపడుతున్నట్లు పేర్కొంది. దూరాన్నిబట్టి రూ. 375--1,150 మధ్య చార్జీలను విధిస్తున్నట్లు వెల్లడించింది. అంతర్జాతీయ రూట్లలో సవరించిన సర్‌చార్జీ రూ. 2,500గా ప్రకటించింది. తద్వారా పెరుగుతున్న నిర్వహణా వ్యయాలకు కొంతమేర చెక్ పెట్టాలని విమానయాన కంపెనీలు భావిస్తున్నాయి. విమాన ఇంధన(జెట్ ఫ్యూయల్) ధరలు పెరుగుతున్న నేపథ్యంలో దేశ, విదేశీ విమాన సర్వీసులపై ఫ్యూయల్ సర్‌చార్జీలను పెంచుతున్నట్లు ఇప్పటికే ఇండిగో పేర్కొంది. సవరించిన చార్జీలను అమలు చేస్తోంది.

# టెన్నిస్ వదిలి రియల్ ఎస్టేట్ వైపు..

- **500 డాలర్లతో వచ్చి రూ.100 కోట్ల ఆస్తులు సంపాదించాడు!**
- **డొమినికన్ మాజీ టెన్నిస్ ప్లేయర్ ఆండ్రెస్ బెర్నాల్ స్ఫూర్తిదాయక గాథ**
- **500 డాలర్లతో అమెరికా వచ్చి 12 మిలియన్ డాలర్ల రియల్ ఎస్టేట్ సామ్రాజ్యం**
- **కనెక్టికట్‌లో 60కి పైగా రెంటల్ యూనిట్లకు యజమాని**
- **ఫ్లిప్పింగ్, స్టూడెంట్ రెంటల్స్‌తో విజయవంతమైన వ్యాపార వ్యూహం**



డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన మాజీ ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్ ఆండ్రెస్ బెర్నాల్ కష్టపడి పనిచేస్తే అసాధ్యం అనేది ఏదీ లేదని నిరూపిస్తున్నాడు. కేవలం 500 డాలర్లతో (సుమారు రూ. 42,000) అమెరికాలో అడుగుపెట్టిన అతడు, నేడు 12 మిలియన్ డాలర్లకు (సుమారు రూ. 100 కోట్లు) పైగా విలువైన రియల్ ఎస్టేట్ సామ్రాజ్యాన్ని నిర్మించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. టెన్నిస్‌లో రాణించాలనే లక్ష్యంతో అమెరికాకు వచ్చిన బెర్నాల్, రెండేళ్ల పాటు ప్రొఫెషనల్ సర్క్యూట్ లో ఆడాడు. ఆ తర్వాత టెన్నిస్ కోచ్‌గా మారి వారానికి 50 నుంచి 60 గంటలకు పైగా శ్రమించాడు. అయితే, కేవలం సమయాన్ని అమ్ముకుని డబ్బు సంపాదించడం కాకుండా ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని నిర్ణయించుకున్నాడు. సొంత దేశం డొమినికన్ రిపబ్లిక్ లో బిల్డర్ గా రాణిస్తున్న తన గాడ్‌ఫాదర్ నుంచి స్ఫూర్తి పొంది రియల్ ఎస్టేట్ రంగంపై దృష్టి సారించాడు. సుదీర్ఘ అధ్యయనం తర్వాత 2016లో తన మొదటి ఆస్తిని కొనుగోలు చేశాడు. ప్రస్తుతం అతడికి కనెక్టికట్ రాష్ట్రంలో 60కి పైగా రెంట్ కు ఇచ్చే ఫ్లాట్లు ఉన్నాయి. వీటిలో మల్టీఫ్యామిలీ ప్రాపర్టీలు, డ్యూప్లెక్స్‌లు, సింగిల్-ఫ్యామిలీ ఇళ్లు ఉన్నాయి. ముఖ్యంగా, మూడు ప్రధాన విశ్వవిద్యాలయాలకు సమీపంలో ఉన్న స్టూడెంట్ రెంటల్స్‌పై అతడు ప్రత్యేకంగా దృష్టి సారించాడు. విద్యార్థుల తల్లిదండ్రుల హామీతో ఈ ప్రాపర్టీలను అద్దెకిస్తూ స్థిరమైన ఆదాయాన్ని పొందుతున్నాడు. వీటితో పాటు, ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన సెక్షన్ 8 ప్రోగ్రామ్ కింద 22 యూనిట్లను నిర్వహిస్తున్నాడు. దీర్ఘకాలిక అద్దెలతో పాటు ప్రాపర్టీ ఫ్లిప్పింగ్‌లోనూ (పాత ఇళ్లను కొని, బాగు చేసి అమ్మడం) బెర్నాల్ చురుగ్గా ఉన్నాడు. 2024-25 మధ్య కాలంలోనే 50కి పైగా ప్రాపర్టీలను విజయవంతంగా ఫ్లిప్ చేశాడు. తన వ్యాపార కార్యకలాపాల కోసం దాదాపు 12 మంది కాంట్రాక్టర్ల బృందాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. వీరే మరమ్మతులు, పెయింటింగ్, ప్లంబింగ్ వంటి పనులు చూసుకుంటాడు. తన వ్యాపారంలో ఎప్పుడూ ఆచితూచి వ్యవహరించే బెర్నాల్, భద్రత, నిర్మాణపరమైన అంశాలకే మొదటి ప్రాధాన్యత ఇస్తాడు. పాత ఆస్తులను అమ్మేయడానికి కూడా వెనుకాడడు. తన ప్రయాణాన్ని, అనుభవాలను వివరిస్తూ అతడు 'బోర్న్ టు రిటైర్ యంగ్' అనే పుస్తకాన్ని కూడా రచించాడు. ఒక వలసదారుడిగా వచ్చి, కఠోర శ్రమ, తెలివైన వ్యూహాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన బెర్నాల్ కథ నేటి యువతకు ఎంతో ఆదర్శం.

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# ఆ రూమర్లకు చెక్



ఈ ప్రచారం వల్ల బన్నీ అభిమానుల్లో నిరాశ అలముకున్నది. అయితే.. యూనిట్ నుంచి మాత్రం ఈ విషయంపై అధికారిక ప్రకటన రాలేదు. ఎట్టకేలకు ఈ రూమర్లపై బన్నీ పీఆర్ టీమ్ స్పందిస్తూ ఓ క్లారిటీ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ రద్దవ్వలేదనీ, అట్లీ సినిమా పూర్తయ్యాక లోకేష్ కనకరాజ్ సినిమా పట్టాలెక్కుతుందని వారు పేర్కొన్నారు. దీంతో బన్నీ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. బన్నీ, లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో రూపొందనున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందించనున్నారు.



## ఏమీ చేయలేకే గతాన్ని తవ్వుతారు!

'మనల్ని విమర్శించడానికి ఏమీ దొరకనప్పుడు మన గతాన్ని వెలికితీస్తారు. చవకబారు ఆరోపణలు చేసి ఏదో సాధించామని సంబరపడిపోతారు. నా విషయంలో అదే జరిగింది. ఎవరితోనైనా ప్రేమగా మాట్లాడినా, చిరునవ్వుతో పలకరించినా లవ్‌ఎఫైర్ అంటూ ప్రచారం చేశారు. నా స్నేహితుల దగ్గరి నుంచి ప్రేమించే వ్యక్తుల వరకూ.. ప్రతి ఒక్కరిని పరిచయం చేయడానికి నేను ఇష్టపడతాను. ఎప్పటికప్పుడు నా సినిమా విశేషాలను పంచుకుంటూ సోషల్‌మీడియాలో చురుగ్గా ఉంటాను. ఇంత ఓపెన్‌గా ఉంటున్నప్పటికీ నా మీద ఎందుకు పుకార్లు వ్యాప్తి చేస్తారో అర్థం కాదు. కొన్నిసార్లు వారి వినోదం కోసం వ్యక్తిగత జీవితాలను టార్గెట్ చేస్తుంటారు' అని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. ఆమె తాజా చిత్రం 'పూజా మేరీ జాన్' ఇటీవలే ఓటీటీలో ప్రేక్షకుల ముందుకొచ్చింది.



## 'జైలర్2' రజినీకాంత్ రెమ్యునరేషన్ ఎంతంటే..?

సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తున్న క్రేజీ సీక్వెల్ 'జైలర్ 2' కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. తొలి భాగం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకోవడంతో.. రెండో భాగంపై ఆసక్తి నెలకొంది. అయితే రజినీకాంత్ పారితోషికానికి సంబంధించిన వివరాలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ సినిమా బడ్జెట్ నటీనటుల పారితోషికాలతో కలిపి సుమారు రూ.240 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకు ఉండొచ్చని తెలుస్తోంది. అయితే నిర్మాణానికి అయ్యే అసలు ఖర్చును రూ.100 కోట్ల లోపే ఉంచినట్లు సమాచారం. ఈ సినిమాలో రజినీకాంత్‌కు సుమారు రూ.110 కోట్ల పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అదనంగా సినిమా లాభాల్లో కూడా వాటా దక్కే అవకాశం ఉందట. ఈ వివరాలపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో రజినీకాంత్‌తో పాటు మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, రమ్యకృష్ణన్, విద్యాబాలన్, ఎస్‌జే సూర్య, సూరజ్ వెంజరమూడు, విజయ్ సేతుపతి తదితరులు నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## 'ఇరుముడి' తర్వాత రవితేజ కొత్త సినిమా..




'ఇరుముడి'తో హిట్ ట్రాక్ఎక్కాడ రవితేజ. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం రవితేజ కెరీర్‌కు ఓ కొత్త ఊపునిచ్చింది. ఇప్పుడు అదే జోష్‌తో కొత్త సినిమాను ప్రారంభించాడు. ఈ చిత్రానికి వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సినిమా టైటిల్‌ని రివీల్ చేశారు మేకర్స్. ఈ చిత్రానికి 'తులాభారం'అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ విషయాన్ని తెలియజేశారు. ఇరుముడి టైటిల్ మాదిరే తులాభారం కూడా కాస్త డిఫరెంట్‌గా ఉంది. రవితేజకు ఉన్న మాస్ ఇమేజ్‌కి ఈ టైటిల్‌కి సంబంధం లేదు. ఇది పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ చిత్రంలో పొలిటికల్ టచ్ కూడా ఉంటుందట. అలాగే క్రైమ్ కామెడీతో పాటు లవ్‌స్టోరీ కూడా ఉండబోతుందట. అన్నింటిని బ్యాలెన్స్ చేయడానికే 'తులాభారం' అనే టైటిల్‌ని ఫిక్స్ చేసినట్లు వీడియో ద్వారా చెప్పారు.ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియాంక మోహన్, అనస్వర రాజన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టాలీవుడ్ సీనియర్ నటుడు జె.డి. చక్రవర్తి విలన్ పాత్రలో కనిపిస్తుండగా డైరెక్టర్ కమ్ నటుడు తరుణ్ భాస్కర్ కీలక పాత్రలో మెరవనున్నాడు.

## గ్లామర్ పాత్రలకే పరిమితం కావడం లేదు: హీరోయిన్ శ్రీనిధి శెట్టి



"కమర్షియల్ హంగులతో కూడిన హీరో సెంట్రిక్ సినిమాల్లో నటిస్తూనే, నటనకు స్కోప్ ఉండే ఫిమేల్ సెంట్రిక్ చిత్రాల్లోనూ నటించాలని ఉంది. ఏ జానర్ సినిమా అయినా ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోయే మంచి కథలు, ప్రాముఖ్యత ఉన్న పాత్రలు లభిస్తే సినీ పరిశ్రమలో నటీమణుల భవిష్యత్ ఎప్పుడూ సక్సెస్ బాటలోనే కొనసాగుతుంది. ఇక ఒక నటిగా అన్ని రకాల పాత్రల్లో నటించి, ప్రేక్షకులను మెప్పించాలన్నదే నా లక్ష్యం" అని హీరోయిన్ శ్రీనిధి శెట్టి చెప్పారు. 'కేజీఎఫ్', 'కేజీఎఫ్ చాప్టర్ 2' చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన శ్రీనిధి శెట్టి తెలుగులో నాని 'హిట్: ది థర్డ్ కేసు', సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' వంటి సినిమాల్లో నటించి, తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. తాజాగా వెంకటేశ్ హీరోగా నటించిన 'ఆదర్శ కుటుంబం' చిత్రంలో హీరోయిన్‌గా నటించారు శ్రీనిధి శెట్టి. చిత్రపరిశ్రమలో హీరోయిన్స్ మనుగడ, రాణింపు వంటి విషయాల గురించి శ్రీనిధి శెట్టి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. కథ మొత్తం హీరో పాత్ర చుట్టూ తిరుగుతున్నప్పుడు, ఇందులోని ఇతర పాత్రలు కూడా హీరో క్యారెక్టర్స్ చుట్టూనే తిరుగుతుంటాయనేది సహజం. అయితే ప్రతి సినిమాలోనూ ఇదే పరిస్థితి ఉండకపోవచ్చు. 'కేజీఎఫ్' సినిమాలో నేను రీనా దేశాయ్ అనే పాత్రలో నటించాను. ఈ చిత్రంలో హీరో క్యారెక్టర్‌కు పెద్ద స్థాయిలో ఎలివేషన్ ఉంది. కథ రీత్యా యాక్షన్ సన్నివేశాలకే ఎక్కువ స్కోప్ ఉంది. అయితే నా పాత్ర కూడా ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది. ఈ తరహా బ్యాలెన్స్ కొన్ని సినిమాలకు బాగుంటుంది. పాత్ర నిడివితో సంబంధం లేకుండా... ఒక పెద్ద సినిమాలో భాగం కావడం, ఒక నటిగా ప్రేక్షకుల్లో బలమైన ముద్రగా వేయడం నాకు ముఖ్యమే.



## రొటీన్ సినిమాలకు చెక్ పెట్టి కొత్త ప్రయోగాలు చేస్తున్న కిరణ్ అబ్బవరం!

యువ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం (ఖఱతీుఱ ాూఎఝుఝుతీుఎ) ఇప్పుడు జోరు పెంచారు. వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, తాజాగా తన అప్‌కమింగ్ ప్రాజెక్టులకు సంబంధించి ఎన్నో ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. ఒకవైపు కమర్షియల్ హంగులతో పాటు, మరోవైపు సరికొత్త జోనర్లలో నటిస్తూ తన కెరీర్‌ను పరుగులు పెట్టిస్తున్నారు. గతంలో వచ్చిన 'మీటర్' సినిమా ఫ్లాప్ కావడం తనకెంతో నేర్పించిందని, రొటీన్ కథలను ప్రేక్షకులు ఆదరించరనే సత్యాన్ని ఆ సినిమా ద్వారా గ్రహించానని కిరణ్ ఓపెన్‌గా చెప్పారు. ఇకపై ప్రతి విషయంలోనూ ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రియాలిటీ' (=ఘుశ్రీఈఎ). మధ్యతరగతి యువకులు పెళ్లి విషయంలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, తక్కువ బడ్జెట్‌లో వివాహం చేసుకోవాలనుకునే కుర్రాడి కష్టాల ఆధారంగా ఈ సినిమా వినోదాత్మకంగా రానుంది. డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా డిజిటల్ వరల్డ్‌లోకి కూడా అడుగుపెడుతున్నారు కిరణ్. 'డియర్ కామ్రేడ్' ఫేమ్ భరత్ కమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'గువ్వల చెరువు ఘాట్' అనే వెబ్ సిరీస్‌తో ఆయన ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారు. 1980ల నాటి రాజకీయ నేపథ్యంతో ఎనిమిది ఎపిసోడ్లుగా రూపొందుతున్న ఈ సిరీస్‌లో ఆయన జర్నలిస్ట్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక భారీ చిత్రాల విషయానికొస్తే.. 'కాంతార: చాప్టర్-1'కి పని చేసిన శ్రీకాంత్ పుప్పాల డైరెక్షన్‌లో 'ఇంద్రపుత్ర' సినిమా చేస్తున్నారు. ఇది పీరియాడిక్ డ్రామా కాదని, కేవలం తొలి 15 నిమిషాలు మాత్రమే మైథలాజికల్ టచ్ ఉండే నేటి తరపు కథ అని ఆయన క్లారిటీ ఇచ్చేశారు.

## అలా చేస్తున్నందుకు సినిమా ఛాన్సులు రావట్లేదు

దాదాపు 20 ఏ?ళ్లుగా నటిగా చేస్తూ గుర్తింపు తెచ్చుకున్న మలయాళ హీరోయిన్ పార్వతి.. ఇండస్ట్రీలో తనని తొక్కేస్తున్నారని చెప్పుకొచ్చింది. సినీ రంగంలో, సమాజంలో జరిగే సంఘటనలు తనకు అన్యాయం అనిపిస్తే వాటిపై స్పందిస్తూ ఉంటుంది. ఆ మధ్య మళయాళం సినీ అసోసియేషన్ నుంచి వైదొలిగిన పార్వతి.. అక్కడ జరుగుతున్న నెపోటిజం, మహిళలపై జరుగుతున్న అక్రమాల గురించి బహిరంగంగా మాట్లాడి వార్తల్లో నిలిచింది. ఇలాంటి విషయాలే ఈమె కెరీర్‌పై ప్రభావం చూపిస్తున్నాయి. సినిమా అవకాశాలు గల్లంతవుతున్నాయి. అదే విషయాన్ని నటి పార్వతి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. నా అభిప్రాయాలని బహిరంగంగా వ్యక్తం చేస్తుండటంతో నాకు సినిమా అవకాశాలు తగ్గిపోతున్నాయి. నన్ను ఇండస్ట్రీలో తొక్కేస్తున్నారు. అయితే ఇలా జరుగుతున్నప్పుడల్లా మలయాళ ప్రేక్షకులు నా నటనని ప్రశంసిస్తూ నన్ను ఆదరిస్తున్నారు. వారు చూపిస్తున్న అభిమానం పవిత్రమైనది. అదే నన్ను ఇంకా సినిమా రంగంలో కొనసాగిస్తోంది అని పార్వతి చెప్పుకొచ్చింది.



EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/